# యేసును కించపరుచుటకు చేస్తున్న యుద్ధము - కార్యక్రమము 1.

ఈ రోజు జాన్ ఆంకర్ బర్గ్ షోలో యేసును గురించిన రెండు ప్రాధమికమైన భిన్న విషయాలలో జెరుగుతున్న చర్చలను గురించి మాట్లాడ నున్నాము. ఒక కథ క్రైస్తవ్యము గురించి - అనగా యేసు మెసయ్య అని, దేవుని కుమారుడని, మన పాపములకై మరణించాడని, మారనుండి లేచినాడని, మరియు వ్యక్తిగతముగా మనలను శుద్ధిచేసి రూపాంతరమునిచ్చి నిత్య జీవమిచ్చునని.

ఇక రెండవ కథను ఏమంటారంటే - యేసు మానవుడు. ఈ కథలో - యేసు అద్భుతము చేయని, మెసయ్యనని లేక దేవుని కుమారుడనని చెప్పుకొనని వాడని ఎవ్వరి పాపములకు మరణించలేదని మరియు తనపై విశ్వాసాన్నుంచడానికి ఆరాధించడానికి అంగీకరించని కేవలము సామాన్య మానవుడు.

యేసు మానవుడనే ఈ భయంకర నూతన కథ నేటి మీడియాలో ప్రఖ్యాత నవలలచేత, విద్యా పుస్తాకాల ద్వారా మరియు టెలివిజను కార్యక్రమాల ద్వారా ప్రభలిపోతున్నది. చారిత్రక యేసును ఏది సరిగా వివరించే కాదో ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారో నేడు మీరు తెలుసుకుంటారు. ఈ జాన్ ఆంకర్ బర్గ్ షో యొక్క ఈ ప్రత్యేక కార్యక్రమానికి మిమ్మహ్వానిస్తున్నాను.

***

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము. మీకు నేడొకా గొప్ప విషయం చెబుతాము. నేడు మనందరికీ మీడియా ద్వారా పరిచయం చేయబడిన నూతన సమాచారం గురించి మేము మాట్లాడుతున్నాము. మీడియా ద్వారా ప్రశస్త నవల అయిన డా విన్సీ కోడ్, పండిత పోస్తకాలు, టెలివిజను కార్యక్రమాలు మొత్తం సరళములను గురించి మాట్లాడనున్నాము. ఆ నూతన సమాచారం యేసును గురించి, మరియు వాటి చివరను మనందరికీ తెలిసినట్లుగా పారంపర్య క్రైస్తవ్యమును మార్చుకోమని తిరిగి నిర్వచించుకోమని అడుగుతున్నారు. ఇప్పుడు ప్రపంచములోని ప్రసిద్ధ పండితులలో ఇద్దరు ఇక్కడ మనదగ్గర అతిధులుగా ఉన్నారు. మరియు, డారెల్ గారు మీరు ఆసక్తికరమైన త్వరలో బైటికి రానైయున్న "మీడియా ఒక చెత్త అయినప్పుడనే" పుస్తకాన్ని వ్రాసారు. యేసును గురించిన సమయాచారము మనకెలా లభిస్తుంది మరియు అదెక్కడికి మనలను నడిపిస్తుందని మనకు చెప్పడములో సమాజములో వచ్చిన మార్పులును గురించిన సత్యము ఆ పుస్తకములో నన్ను ఎక్కువగా ఆకర్షించింది. తర్వాత మనము

ప్రారంభములో మాట్లాడినది మీరు మాట్లాడారు. యేసును గురించి రెండు కథలు చెప్పబడ్డాయి. వాటి గురించి చెప్పండి.

**డా. డారెల్ బోక్:** మంచిది, సమాచారం ఎలా మారుతుందంటే అది ప్రజలకు నిటారుగా చేరుతుంది. అది విశ్వవిద్యాలయాల ద్వారానో మరియు పండితుల ద్వారానో రావడములేదు, కాని విశ్వవిద్యాలయాలలో యేసును గురించిన ఈ భిన్న చిత్రాన్ని గురించి ఏమేమి జరుగుతున్నాయనే విషయాలను ప్రజలకు పండితులు చెప్పడానికి చేసే ప్రయత్నాలు. మీరు దానిని ప్రజల మధ్యకు లాగితే, ప్రజల మధ్య యేసును గురించిన రెండు కథలు ఉన్నాయి, అవి రెండు క్రైస్తవ్యాన్ని గురించే కాని రెండు భిన్నమైనవి. కనుక నేను వాటికి పెట్టిన పేరులు ఒకవైపు క్రైస్తత్వము - ఇక్కడ కథ యొక్క కేంద్ర స్థానము యేసు, అతని పని మరియు ఆయన ఉపదేశము ప్రధానమైనవి. ఇక తరువాతది యేసు మానవుడు, ఇది నజరేయుడైన యేసును చూపిస్తూ ఆయన బాధలకు ప్రాధాన్యత నిస్తుంది కానీ ఆయన వ్యక్తిత్వానికి కాదు. కనుక మొదటిదానిలో యేసు క్రీస్తు, దేవునిచే ఎన్నిక చేయబడిన వాడు, దేవుని కార్యక్రమమంతా చుట్టూ తిరుగుతున్న అభిషిక్తుడైన వాడు. రెండవ దానిలో, యేసు కేవలము వార్తా వాహకుడే. మరియు ప్రవక్త, అనగా గౌరవింపబడేవాడు, కాని వార్తను చేరవేయువాడని మాత్రమే గాని పని విషయములో మారే విధమైన ప్రాధాన్యత ఉండదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును. మరియు వాళ్ళు ప్రజలకు సంభాషణలను అదుపుచేయువారుగా పరిచయం చేయబడుతున్నారు, అంటే యేసును గురించి ఎవ్వరు మీడియా ద్వారా మాట్లాడినా ఈ సంభాషణను అదుపుచేయువారుంటున్నారు. కొన్ని ఉదాహరణాలివ్వండి.

**డా. డారెల్ బోక్:** సరే, ఉదాహరణకు, బైబిలులో చేర్చబడాల్సి ఉండికూడా చేర్చబడకుండా మిగిలిపోయిన అనేక సువార్తల సంగతేమిటి? లేక, గెలిచిన వారిచే చరిత్ర వ్రాయబడుతుందని మీరు ఒప్పుకుంటారా? మరియు నూతన నిబంధన జయించిన వారితో వ్రాయబడింది, మరియు ఇప్పుడు ఓడిపోయిన వారిచే వ్రాయబడినవిప్పుడు కనబడుతున్నాయి, కనుక మనమిప్పుడు దృశ్యాన్ని మార్చుకోవాలి ఎందుకంటే పూర్తి సంభాషణ ఇప్పుడే లభించింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును. ఈ మొదటి కార్యక్రమంలో నేను క్రైస్తత్వము యొక్క మూలములను గురించిన చారిత్రక సమాచారముయొక్క సంశిప్త విషయాల గురించిన ప్రశ్నకు జవాబుతో ప్రారంభించాలనుకుంటున్నాను: యేసును గురించి మనకున్న సమాచారం నిటారుగా యేసు మరియు అపోస్తలుల యొద్దకెందుకు నడిపిస్తుంది. అదే భిన్న రీతులుగా నేడు చర్చించా బడుతుంది, అది ద డావిన్సి

కోడ్ అయినా, లేక ద జీసస్ పేపర్స్ అయినా, ద జీసస్ డైనాస్టీ, లేక లాస్ట్ టోంబ్ ఆఫ్ జీసస్, ద ఫ్యామిలీ టోంబ్ ఆఫ్ జీసస్ వీటన్నిటి గురించి చర్చిస్తాము. ఇవన్నియూ యేసు మానవుడనే విషయముపై కేద్రీకరించ బడ్డాయి దానినే తెలియ జేస్తున్నాయి.

అటువంటి వాసిద్ధాంతాలను వింటూ దాడికి గురౌతున్న క్రైస్తవులకు వ్యతిరేకముగా చెప్పగలిగే ఆలోచన ఏమంటే వారు మన వైపున ఉన్న ముఖ్యమైన మూలలను తెలుసుకోలేదు. మొదటిగా మీకు సంక్షిప్తముగా వివరిస్తాను తరువాత మీరు వాటిని కూలంకుషంగా వివరించవచ్చు. సరేనా? సంసిప్త విషయాలు: మొదటిది, యేసు క్రీస్తుగా పిలువబడిన వ్యక్తి నిజముగా నివసించాడు. రెండవది,  ఆయన తనను వెంబడించిన వారిలో నుండి పన్నెండుమందిని అపోస్తలులుగా ఎంచుకున్నారు. మూడవది, ఆయన మరణించాడు. మనమాయన పునరుత్తానం గురించి మాట్లాడకుంటాము, అయితే మొదటిగా మరణించాడు.

ఆతరువాత, ఆయన మరణించి లేచిన 50 రోజులకు యెరూషలేములో పెంతుకోస్తాను పిలువబడుతున్న సన్నివేశం జెరిగింది. అపుడు మూడున్నర సంవత్సరములు యేసుతోనున్న అపోస్తలులు వాళ్ళు నిలువబడి ప్రసంగించారు, మరియు, 3000 వలెమంది యూదులు క్రీస్తును అంగీకరించారు. ఆ జనుల సమూహములో నుండి, ఆ క్రీస్తునంగీకరించిన వారిలో నుండి మన తరువాతి విషయం వెల్లడవుతుంది- ఆ ప్రసంగాంశ మేమైననూ, మనము మాత్రం 50 రోజుల తర్వాత వారు ప్రసంగించిన విషయమేమిటని గమనించ నున్నాము- ఆ విన్నవారు రోమా సామ్రాజ్యములో, అనగా రోమునుండి సౌదీ అరేబియాకు, టర్కీకి, ఐగుప్తుకు, వారియు వాటి మధ్యలో నున్న 15 ప్రజనుల గుంపులు వెళ్లారు. నిజమేమిటంటే ఆ సందేశ ఆధారంగానే వాళ్ళు సంఘములను స్థాపించారు. సరేనా?

మరియు తర్వాత నూతన నిబంధన పత్రికలు మరియు పుస్తాకాలు వ్రాయబడటానికి ముందున్న సమయము ఉన్నది. కనుక వచ్చే ప్రశ్నేమంటే, ప్రజలు దేనికొరకు చూస్తున్నారు, వారు ప్రశ్నలకు జవాబిచ్చుటకు దేనిని ఉపయోగించేవారు "సాంప్రదాయక క్రైస్తవ విశ్వాసము ఏమిటి ఏది కాదు?" మరియు వారు కలిగియున్న పత్రాల గురించి మీరు మాట్లాడాలంటున్నాను. మంచిది, మొదటిది, మీకొక ప్రశ్న ఉన్నది, మీరొక వేళా, పేతురు కోఫీకి వస్తారా. అది ఒక విషయము. మరొక విషయమేమంటే, మీకు సిద్ధాంతపరమైన విషయాలున్నాయి, మతపరమైన విషయాలున్నాయి- అవేమిటో మనము మాట్లాడుకోనున్నాము, కాని వారు అక్కడ - అవి ప్రారంభానికి నడిపిస్తాయి. వారు కీర్తనలు మరియు పాటలు పాడేవారు, మరియు వాటితో పాటుగా సంస్కారపు విషయాలు: బాప్తీస్మము మరియు ప్రభురాత్రి భోజనము. ఆతరువాత, అపోస్తలుల పతిర్కలు వ్రాయబడటం మొదలయ్యాయి, పత్రికలు మరియు పుస్తకాలు, మరియు అవి ఎప్పుడు వ్రాయడం మొదలయ్యాయి కూడా మనం మాటాలాడుకోనున్నాము, క్రీస్తు మరణించిన తర్వాత

అపోస్తలులు పెంతుకోస్తు రోజున బోధించిన తర్వాత ఎంతకాలానికి మొదటి పుస్తకాలు వ్రాయడం మొదలు పెట్ట బడ్డాయి. దానితో పాటుగా అక్కడ అపోస్తులుల యొక్క విద్యార్థులున్నారు మరియు ఆ విద్యార్థులకు విద్యారాధులు, చర్చి ఫాదరులు, క్రైస్తవ విశ్వాసపు నాయకులు ఉన్నారు. ఇలా చివరి వరకు వెళితే అప్పుడు విడువ బడిన సువార్తలు, గ్నోస్టిక్ సువార్తలు, ఇలా అనేకమైనవి అనేకమైనవి ఉన్నాయి.

ఇప్పుడు ఇది సంసిప్త విషయము. వీటితో మొదలు పెడదాము. నిజముగా జీవించిన యేసు క్రీస్తు చారిత్రక పురుషుడని మనకెలా తెలుస్తుంది?

**డా. డారెల్ బోక్:** దానికి ఒక మంచి సాక్ష్యము బైబిలుకు వెలుపల జేసీఫసు వ్రాసిన యాంటిక్విటీస్ లో కనబడుతుంది. అది 18 పుస్తకంలో ఉంది. ఈ రచనలో ఉన్నవి చర్చాంశమయినవి ఎందుకనగా దీనిలో చెప్పబడిన విషయాలు ఒక యూదా వ్యక్తి చెప్పినట్లుగా అనిపించవు ఎందుకంటే అవి ఒకరితో ఒకరికి అందించబడినట్లుగా ఉంటాయి, అవేమంటే, "ఆయనే క్రీస్తు". మరియు దీనిలోనే ఆయన పునరుత్తనము గురించిన అప్పుడలా కూడా ఉంది. జేసీఫసవి చెప్పియుండక పోవచ్చు. కాని ఈ మాటను చూచినా అనేకులు ఇది క్రీస్తు నివసించాడనే నిజాన్ని మాత్రం చెబుతుందంటారు; ఆయన గొప్ప అద్భుతములు చేసిన అద్భుత పరిచర్య చేసాడని; యూదుల నాయత్వములో పిలాతు పరిపాలనా కాలములో మరణ శిక్షను అనుభవించాడను; మరియు ఆ మరణము వలన ఆయన కొందరిని శిష్యులుగా ఏర్పర్చుకున్నారని చెబుతారు. ఇప్పుడు, ఇవి మూలములకు చెందిన ప్రాధమిక సత్యాలు. కాని యేసు అస్సలు నివసించనే లేదనే వారికి చరిత్రలోని అదే సమయానికి చెందిన యూదా చరిత్రకారుడు వ్రాసిన ఈ ముఖ్యమైన సమాచారము గొప్ప రుజువుగా ఉంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును, మన పాత స్నేహితుడైన గేరి హబెర్మాస్ మరియు అతని పుస్తకము ద హిస్టారికల్ జీసస్ లో చూస్తే, దానిలో ఆయన దాదాపుగా 17 క్రైస్తవేత్తర మూలాలనుండి క్రీస్తు జీవితాన్ని గురించి అధ్యనం చేసి 129 సత్యాలను వెలికి తెచ్చాడు, సరేనా, మనకు నూతన నిబంధన లభించక ముందున్నవి. మరియు అవి నూతన నిబంధనతో ఏకిభవిస్తున్నాయి, లేక నూతన నిబంధనలో ఉన్నవాటికి ఊతము నిస్తున్నాయి. తర్వాత, మనకు చారిత్రక ప్రతులనుండి రుజువులున్నాయని మీరు చెప్పాలి. ప్రప్రారంభ కాలానికి చెందిన చారిత్రిక ప్రతులు?

**డా. డారెల్ బోక్:** మంచిది, మనకున్న ప్రప్రధమిక కాలానికి చెందిన చారిత్రక వ్రాతలు నూతన నిబంధనలో మనము చూస్తున్న విషయాలు. అవి మీ సువార్తలు, మరియు అపోస్తలుల కార్యములు, పౌలు పత్రికలలో వ్రాయబడిన అంశాలు ఇతర పత్రికలలోని అంశాలు. కనుక మొదటి శతాబ్దానికి చెందిన అనేక

మైన అంశాలు మరియు వ్రాతలు నూతన నిబంధనలోనికి చేర్చబడటం జేరిగాయి. ఈ రీతిగా వాటి గురించి మాట్లాడటంలో ముఖ్యమైన విషయమేమంటే అవి చారిత్రక వ్రాతలు. మొదటి శతాబ్దములోని ప్రజలేమీ విశ్వసించారో చెబుతున్నాయి. మనమా వ్రాతల గురించి మాట్లాడేప్పుడు అవి ప్రేరేపించబడినవని దేవుని మాటలని చెప్పడములేదు కాని వాటిలోని శారాంశము ఎలా మొదటి శతాబ్దములో తమ జీవితాలను యేసుకు అర్పించువారు విశ్వసించారనేది చెబుతున్నాము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అవును. నిజానికి, నేను క్రీస్తు నంగీకరించినప్పుడు, నిజానికి, ప్రేరేపించబడి తప్పులని పరలోకములోనుండి క్రిందికి పడిన పుస్తకమని నేను చెప్పలేదు, సరేనా. హీరోడోటస్ లేక కటుల్లస్ మిగిలిన చరితకారుల పుస్తకాల వలెనే బైబిలును కూడా అనుకున్నాను. ఇది నాకు ఆ సమయములో వ్యక్తి గురించి మరియు ఆ సమయాన్ని గురించిన కచ్చితమైన సమాచారానిస్తుందా అని అంటున్నాను. అందుకే నేనంటున్నాను మీరెక్కడ మొదలుపెడితే, ప్రేరేపణ మరియు తప్పులు లేకపోవుటనే విషయాలు మీరు మరికొన్ని విషయాలను తెలుసుకున్న తర్వాత వస్తాయి. కాని మీరెక్కడ మొదలుపెట్టారు. మీరు కచ్చితమైన చారిత్రక సమాచారమున్నదా అని ఆలోచించనతో మొదలెడతారు.

సరే, ఈ మూలాలన్ని, మరియు అప్పుడున్న మిగిలిన విషయాలు, యేసును వెంబడించిన కొందరి వ్రాతలంటారా- ఏ కారణము చేతనైననూ ప్రజలు యేసును వెంబడిస్తున్నారని అందరంటున్నారు- సరేనా, ఆ సమూహములోనుండి ఆయన 12 పేరుచేశారు, సరేనా? ఆయన 12 గురిని పేరుచేసాడని ఎలా తెలుస్తుంది.

**డా. డారెల్ బోక్:** మంచిది, 12 మంది ఎంపిక చేయబడినట్లు చాలా మంచి ఆచారక రుజువు ఉంది. ఆ సమూహములోనే యూదా ఉన్నాడు, అనగా చివరికి తనను అప్పగించనున్న వానిని యేసు ఎంచుకున్నాడు. కొన్నిసార్లు 12 డనేది తర్వాత కావాలని చెప్పిన సంఖ్య అంటారు. 12 అనేది ఇశ్రాయేలీయుల గోత్రాలకు సారోప్యముగా ఉంటుంది కనుక యేసును వెంబడించుటనేది ఇశ్రాయేలులో సన్నివేశానికి దగ్గరగా ఉన్నట్లుగా ఉండటానికలా చెప్పబడినదంటారు. కాని మీరు కావాలని అలా చేస్తే, మీరది కావాలని చేశారని చెబుతున్నప్పుడు మీరు నియమాలను కూడా సృష్టిస్తున్నారని గుర్తించుకోండి. మీరు నియమాలను సృష్టిస్తే, మీరు దేవుని కుమారుడు, దేవుని కుమారుడు తనను అప్పగించేవానిని ఎంచుకోవలసిన అవసరత ఏర్పడదు. క్లిష్టమైన విద్యలో దీనిని ఇబ్బందికర సన్నివేశమంటారు అనగా సరిగా సరిపడనటువంటి సన్నివేశామని చెప్పబడుతుంది. ఇది సరిపోవటం లేదుకనుక, అది కావాలని చెప్పబడినది కాక నిజముగా జరిగినదై యుంటుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే యేసు చనిపోయారు, డాన్. అయితే నిజమేమంటే, ఒక సంగతి జరిగింది. సరే, అదే సమయములో మనము పునరుత్తానం గురించి మాట్లాడ నున్నాము, కాని అందరూ ఆయన మరణించాడని అంగీకరిస్తున్నారని చెబుదాము. జీసస్ సిమినరీకి చెందిన జాన్ డోమినిక్ క్రొస్సాన్ గారు చరిత్రలో అందరూ అంగీకరించే విషయమంటే యేసు మరణ మంటారు. నాస్తికుడైన ఎవాన్ గెర్డ్ లుడెమన్, ఆయన మరణించాడంటారు. సరేనా? ఇప్పుడు, ఆయన మరణించి యుంటే, ఐగుప్తునకు వెళ్లిపోలేదు, లేక ఆయన ఇండియాకు వెళ్ళలేదు, ఆయన స్పెయిన్ కి వెళ్ళలేదు, బ్లా, బ్లా, బ్లా. మరణాచాడు, అవునా? ఆయన సమాధిలో ఉంచబడిన 50 వ రోజువరకు, మరొక పండుగ వచ్చింది, యూదుల పండుగ అయినా పెంతేకొస్తు వచ్చింది, అప్పుడు ఏమి జరిగింది?

**డా. దానియేలు బి వల్లాస్:** యేసు పెంతెకోస్తుకు 10 రోజుల ముందు ఆరోహణమైనాడు, మరియు ఆయన నేను వెళ్లిన వెంటనే మీ మీదికి ఆత్మ వచ్చునని మరియు ఆయన మిమ్ము్మను బలపర్చునని చెప్పాడు. తరువాత వాళ్ళు మధ్య దారా సముద్ర ప్రాంతము నుండి వచ్చిన ప్రజలకు, మరియు ప్రపంచమంతటా చెదిరి పోయిన లేక ఆయా ప్రాంతములనుండి వచ్చిన యూదులనుద్దేశించి బాషలలో మాట్లాడుతున్నారు. మరియు ఆ రోజున, అనగా సువార్త అన్ని స్థలములకు వెళ్ళింది. అనగా మీకున్నదేమంటే, మీ కన్ని అవకాశాలు ఉన్నాయి, ఇదే జీసస్ సెమినార్ చెబుతున్నది, ఈ అపోస్తలుల విషయములో కొంత మతిమరుపు ఉండి యుంటుందంటున్నారు. మంచిది, ఆ మతి మెరుపు వలన యేసు ఏమి చెప్పనున్నాడో మరియు పెంతెకోస్తుకు ముందు ఏమి చేయాలన్నది తిరిగి సమకూర్చుకుని యుండవచ్చు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అవును, మీరొక ప్రశ్న అడగాలిక్కడ, ఊరుకోండి, వాళ్ళు యేసుతో మూడు సంవత్సరాలున్నారు మరియు కేవలం 50 రోజులలో ఆయన వారికి బోధించిన వాణ్ణి మరియు వాళ్ళు చూసిన వాణ్ణి మర్చిపోయారని మీరంటారా?

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, వాళ్ళు కేవలం ఆయన చెప్పినవి మర్చిపోవడమే కాదు, వాటికి బదులుగా తమకు నచ్చిన ఊహలను జోడించారా. దానికి మించి, అక్కడ 11, 12 అపోస్తులులను మించి 100 మంది యేసును వెంబడించిన వారున్నారు వాళ్ళు తప్పక, ఒక్క నిమిష మాగమని యుంటారు! అదలా కాదు, ఆదిలా కాదంటారు. యేసు చెప్పినదిదంటారు. వారు సామాజికంగా జ్ఞాపకశక్తి కలిగియున్నారు, అదే వారు యేసును గురించి విన్నవాటిని మరియు వాటిని గురించి ఎలా ఆలోచిస్తున్నా రనేదానిని ప్రభావితము చేయనున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అంతే కాదు, దానికి మించి వాళ్ళు అంతకు ముందు యేసును సిలువవేసి చంపిన యెరూషలేము వాసుల ముందు మాట్లాడుతున్నారు.

**డా. దానియేలు బి వల్లాస్:** కచ్చితంగా.

ఇక పేతురు... మంచిది, దీని గురించి మాట్లాడుకుందాం. మానమొక విరామం తీసుకోనున్నాము. మేము తిరిగి వస్తాము. మేము ఈ సంసిప్త విషయాలను పూర్తి చేస్తాము. ఇది మీరు తెలుసుకో వెలిసిన విషయాలు కనుక చూస్తూనే ఉండండి.

***

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, మేము తిరిగి వచ్చాము. మేము డా. డారెల్ బోక్, మరియు డా. డానియెల్ బి. వాల్లస్ తో మాట్లాడుతున్నాము, మరియు నేడు మీడియాలో అన్ని విధములుగా ఎంతో కాలమునుండి మనము నమ్ముతూ వచ్చిన క్రైస్తవ విశ్వాసానికి చెందినవాటికి వ్యతిరేకముగా చెప్పబడుతున్న వాటిని ఎదుర్కొనుటకు దృఢమైన మరియు క్రైస్తవ విశ్వాస మూలాలకు చెందిన చారిత్రక సమాచారం గురించిన చక్కటి శంభాషణను చేస్తున్నాము. ఇప్పుడు, మనము చెప్పనున్నది, ఓహో, అక్కడే ఆగండొక్కసారి, టైగర్. మరొక్కసారి దీనిని చూద్దాము. మనకు యేసు ఉన్నాడు మరియు ఆయన 12 మందిని అపోస్తలులుగా ఎంచుకున్నాడు మరియు ఆయన మరణించాడనే సత్యముతో ప్రారంభించాము. ఇప్పుడు మనము ఆయన మరణమును జయించి లేచినాడనుకుంటున్నాము, దానినే ఇప్పుడు చర్చించ నున్నాము, కానీ ఆయన మరణించాడన్నది నిజము. అయితే 50 రోజుల తర్వాత అపోస్తలులు యేసు తమకు మూడున్నర సంవత్సరాలుగా బోధించినది మరియు తమముందు చేసిన ఆశ్చర్య క్రియలను మరిచిపోయారానంటే నమ్మడమంత సరైనది కాదనిపిస్తుంది. దాని తర్వాతది, నిజమేమంటే, వారి మాటలు నిలువబడి వింటున్న వారి సంగతేమిటి? పేతురు వారి నుద్దేశించి మాట్లాడాడని అపోస్తలుల కార్యములలో వ్రాయబడింది.

**డా. డారెల్ బోక్:** ప్రాధమికంగా దేవుడు దేనిని వాగ్దానం చేసాడో అది మెస్సయ్య వచ్చినప్పుడు మరియు నూతన శక్యము ప్రారంభమైనప్పుడు ఏమి జరుగుతుందంటే మెస్సయ్య వచ్చాడు; అప్పుడు ఆత్మ దేవుని ప్రజలకు ఇవ్వబడినది మరియు ఆ ఆత్మ వలన దేవుని సాక్ష్యము వారిలో పనిచేయునని చెబుతున్నాడు. మరియు దాని నాయనా నొక్కి చెబుతున్నాడు, పేతురిక్కడ ఏమి చెస్తున్నాడంటే, "మేము వాటికి సాక్ష్యులము అంటున్నాడు" 2 పేతురు 1:16. నిజనికి అపోస్తలుల బాధ్యత, యేసు అపోస్తలులను ఏర్పర్చుటకు కారణము విద్యార్థులను ఆయన చుట్టూ చేకూర్చుటకు; నేర్చుకోగలిగిన, ఆయన పాదముల యొద్ద కూర్చుని నేర్చుకుని నేర్చుకున్నది దేవుడు మానవుల మధ్య పగిలిన సంబంధములను తిరిగి

నిర్మించే పనిలో ఉన్నాడనే వార్తను ఆనాడున్న ప్రపంచ మంతటికీ అందించుటకు అవసరమైన విద్యార్థులను ఏర్పరిచే పనినిచ్చాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** సరే. డాన్, ఆ వార్తకు 3000 మంది యూదులు మారారు అవునా? వారధి అందుకుని రోమను సామ్రాజ్యమంతటికినీ వెళ్లి సంఘములు స్థాపించారు, 50 రోజుల తర్వాత వారు తిరిగి తమ స్వస్థలాలకు వెళ్లిన తరువాత నుండి నిజానికి వారు సంఘములను స్థాపించారు. ప్రశ్నేమంటే, ఆ సంఘములను స్థాపించుటలో వారు బోధించిన సంగతులేమిటి?.

**డా. దానియేలు బి వల్లాస్:** మంచిది, ఇక్కడ ఆసక్తికర విషయమేమంటే మర్చిపోవడమనే అంశము వచ్చినతర్వాత, నిజానికది జరగలేదు కాని, ఇప్పుడు అపోస్తలుల అధికారము కోల్పోవుటను విషయము కూడా బలయుదేరినది. ఆ పెంతెకోస్తు రోజున, సంఘ స్థాపన రోజున, ఇప్పుడా సందేశము మధ్యధరా సముద్ర ప్రాంత మంతటనూ వ్యాప్తిచెందినది. అయిననూ అన్ని చోట్ల నున్న వారు ఏది విశ్వసించారనేదాని సారాంశములో మాత్రము ఏకీభావం ఉన్నది. అందుకే కొన్ని సంవత్సరాల తర్వాత పాలు రోమీయులకు థెస్సలొనీకయులకు మీ యొద్దనుండి సువార్త ప్రపంచమంతటా వ్యాప్తి చెందినదని వ్రాస్తున్నాడు, ఇదెంతో గొప్ప విషయము. (రోమా 1:18; 1 థెస్సలొ 1:8). అయితే ఆ ప్రాథమిక విషయమేమనగా యేసు క్రీస్తు రోమీయుల సిలువలో మరణించాడు మరియు మృతినుండి తిరిగి లేచాడు. మరియు మన పాపములను క్షమించుట వలన ఆయన మనలను దేవునియొద్దకు తెచ్చును.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** సరే, ఇది మనలనొక ప్రశ్నకు తీసుకువస్తుంది, సరే, ఈ సంఘములన్ని స్థాపించబడ్డాయనుకోండి, మరియు అపోస్తలులైనవారు సజీవులుగా మధ్యను సంచరిస్తున్నారు. కనుక మీరు వారినొక ప్రశ్న అడగనున్నారు, వాళ్ళుకూడా సంఘములలో బోధిస్తున్నారు, వాళ్ళు సమాచారమును సరిచేయగలరు. కనుక ప్రశ్నకు జవాబిచ్చుటకు, ప్రారంభ క్రైస్తవులు, వారికి నూతన నిబంధన లేనప్పుడు- అదింకా వ్రాయబడలేదు- వారు ఏది సనాతన విశ్వాసము ఏది కాదనేదెలా నిర్ణయించుకో గలరు. మంచిది, అక్కడ సజీవులుగా ఉన్న అధికారము కలిగిన వారు వారి మధ్యనే ఉన్నారు. నేనింకా ఆ సత్యాన్ని ఆలోచిస్తుంటాను, వాళ్ళు వచ్చి చనిపోయిన వారిని లేపితే ఏమౌతుంది, నా ఉద్దేశం, అది మీ మనస్సునాకర్షిస్తుంది, నేను చెప్పేది అర్ధమౌతుంది కదా! మేమితని మాట వినాలని మీరు చెప్పవలసి వస్తుంది. ఆయన రోగులను స్వస్థ పరిస్తే మరియు కొన్ని అద్భుతములు చేస్తే అప్పుడతడ కొంత ప్రత్యేకమైన వాడుగా భావించబడతాడు. యేసుతో సమయాన్ని గడిపిన వీళ్ళు ఇంకా సజీవంగానే ఉన్నారు మరియు వారింకా ఏది సరైనది ఏడు కాదనే సమాచారాన్ని తెలియజేస్తున్నారు. కాని దానితో పాటుగా, వారక్కడ లేనప్పుడు, సంఘములు మాత ప్రమాణాలను లేక విశ్వాస ప్రమాణాలను అవలంబిస్తున్నారు.

**డా. డారెల్ బోక్:** నేను నేర్చుకోవడమని చెబుతుండేది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే, అదేమిటో నాకు చెప్పండి మరియు మీకదెలా తెలుసు.

**డా. డారెల్ బోక్:** మంచిది, నేర్చుకోవడమంటే, ఈ సంశప్తమైన అన్ని విషయాలను కూలంకుషంగా చేర్చిన సిద్ధాంత ప్రమాణాలు. అవి సంశప్త సిద్ధాంతాలు. అవి ఖచ్చితముగా సంశప్తము. రోమా 1:2-4 యేసు మానవుడును అదే సమయములో దేవుడునై యున్నాడని చెబుతుంది. 1 కొరింథీ 8:4-6 లోకములో అనేక ప్రభువులను దేవుండ్లును ఉన్నారు, కాని క్రైస్తవులమైన మనకు ఒక్కడే తండ్రి అయిన దేవుడు మరియు ఒకే ప్రభువైన యేసు క్రీస్తు అని తండ్రిని కుమారుని సమానముగా చేసి చెబుతున్నది. మరలా మనకు పునరుతానము గురించి 1 కొరింథీ 15 లో వ్రాయబడింది, అక్కడ మూడు దినములలో పునరుత్తనము గురించి శారీరక పునరుత్తాన స్వభావాన్ని గురించి చెబుతుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అది చెప్పండి.

**డా. డారెల్ బోక్:** లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను,లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను.ఎవరెవరికి కనిపించారో వరుసగా వ్రాయబడుతుంది. 1 కొరింథీ 15:3,4.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితినని పౌలు చెబుతున్నాడు.

**డా. డారెల్ బోక్:** .... మీకు అప్పగించితినని, 1 కొరింథీ 15:3

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** కనుక ఇదెంత వెనుకకు వెళుతుంది?

**డా. డారెల్ బోక్:** ఇది గొప్ప వేదాంత వేత్తయైన క్రిస్ బెర్మన్, ఉపయోగించిన మాటలకు తీసుకు వెళ్తుంది"వెనక్కి, వెనక్కి, వెనక్కి, వెనక్కి,వెనక్కి... "ప్రారంభానికి తీసుకు వెళ్తుంది. మీకు తెలుసా, మనకిక్కడ లభించింది ఏమంటే పౌలు దానినే ఇక్కడ చెబుతున్నాడు అదేమంటే నన్ను మధ్య 30 సంవత్సరాలలో మార్చిన అదే బోధను నేను 50 లలో కూడా మీ కందించు చున్నానని చెబుతున్నాడు. కనుకనే మనకున్న ఈ ఉపదేశము ఎక్కడ నుండి ఉందంటే ప్రారంభమునుండి ఉంది. ఎవ్వరికీ సందేహములేదు, యేసు క్రీస్తు మృతలోనుండి లేచినాడని శిష్యులకు  దృఢముగా విశ్వసించిరి. అయితే ఆ అనుభవమును ఏది నేలుకొల్పినదనేదానినే చర్చిస్తున్నారు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** సరే, కాని మాత ప్రమాణాలు మరియు సిద్ధాంత విశ్వాసాలతో పాటుగా ఇతరులకు అందచేయబడిన సత్యమైన రెండవ విషయము, పాటలు పాడే ప్రజలున్నారు.

**డా. డారెల్ బోక్:** అది నిజమే. నూతన నిబంధనలో కీర్తనలున్నాయి. వాటిలో బహు ప్ర్రాముఖ్యత గలవి ఫిలిప్పీయనులు 2:5-11 మరియు కొలస్సీయులకు 1:5-20.

**డా. దానియేలు బి వల్లాస్:** ఫిలిప్పీయులకు అధ్యాయము 2.

అవును ఫిలిప్పీయులకు 2. ఫిలిప్పీయులకు 2:5-11 మరియు కొలస్సియులకు 1:15-20.

ఇవి రెండునూ యేసు జీవితము మరియు పరిచర్యకు గొప్ప వివరణగా ఉన్నాయి. ఒక విషయములో తనను తాను రిక్తునిగా చేసుకున్నాడు, శరీరమును ధరించుకుంటాడు తర్వాత దేవుడాయనను ఘనపర్చాడు. అది ఫిలిప్పీ 2...

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఫిలిప్పీయులకు 2 తెరవండి, అక్కడి మొదటి వచనము నుండి ఆరు.

**డా. దానియేలు బి వల్లాస్:** ఆరవ వచనంలో, "దేవుని స్వరూపము కలిగిన వాడైననూ దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకోలేదని చెబుతున్నది".

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అవును. అది మన 7-11 ఆ అనిపించడం లేదని నేను చెబుతున్నాను. 7-11 అంటే ఏమిటో మీకు తెలుసా? మీయొద్ద 7 మాటలున్నాయి, మీరుదానిని 11 సార్లు నేటి ఆరాధనలో పాడతారు.

**డా. దానియేలు బి వల్లాస్:** అది మరొక ఆంఖేర్ బర్గ్ నియమమా?

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** విషయమేమంటే, నీనా కీర్తనను చదివినప్పుడు, మీరా కీర్తనలను తీసుకుని ఆ కీర్తనలలో ఉన్న వేదాంత మీదేనని చెబుతారు అవునా. మరియు కొలస్సియులకు పత్రికలో ఎలా ప్రారంభమయింది?

**డా. దానియేలు బి వల్లాస్:** కోలస్సీయులకు పత్రికలు యేసు దేవుని ప్రధమ ఫలమని, మృతులలో ప్రధమ ఫలముగా లేపబడినాడని చెబుతుంది. కోలస్సీయులకు ముఖ్యముగా రెండు అంశములపై కేంద్రీకరించి బడుతుంది, కోలస్సీయులకు 1:15-20, ఆయనే సృష్టి కర్త అని...

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** అదృశ్యుడైన దేవుని నిజ స్వరూపము.

**డా. దానియేలు బి వల్లాస్:** కశ్చితంగా. మరియు ఆయన రక్షకుడు, ఎందుకనగా మనమాయన రక్తము వలన రక్షించబడ్డాము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** రెండు వాక్య బాఘాలు క్రీస్తు రక్తమును గురించి మరియు ఆయన రక్షణ క్రియలోని సత్యమును చెబుతున్నాయి, కదా. కనుక మీకు సిద్ధాంత బోధనలున్నాయి. కీర్తనలు కూడా దీనితోనే నింపబడుతున్నాయి. ఇవి రెండూ వెనుకకు వెళుతున్నాయి…

**డా. డారెల్ బోక్:** మీరు నేర్చుకొనుట మరియు పాడుట తెలుసుకున్నారు. అనగా మీరు నేర్చుకొనుట మరియు పాడుట తెలుసుకున్నారు.మరియు ప్రజలు కీర్తనలు పడుతున్నప్పుడు మాటలను గుర్తుపెట్టుకుంటున్నారని తెలుసుకోండి. ఆరాధన జరుగుతున్నప్పుడు నేర్చుకోవడము జరుగుతున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే. కనుక ఇది సంఘములో జరుగుతున్నది. దానితో పాటుగా మీకు సంస్కృతి లున్నాయి. మీకు బాప్తీస్మము, ప్రభు రాత్రి భోజనము వంటివి ఉన్నాయి. క్రీస్తు యొద్ద నుండి నిటారుగా ఇతరులకు అందించబడిన విషయం మేమిటో చెప్పండి.

**డా. డారెల్ బోక్:** మంచిది, బాప్తీస్మములో ఉన్న విషయాన్ని గమనిస్తే కడగా బడుట మరియు నూతన జన్మ కనబడుతున్నది మరియు ఇప్పుడు మనము మాట్లాడుతున్న పెంతేకొస్తు అనుభవము వంటి ఆత్మ ఒకరి లోనికి వచ్చి నివసించుటనే చిత్రాన్ని చూపిస్తుంది. మరియు ప్రభు రాత్రి భోజనము యేసు మరణానికి సూచనగా జ్ఞాపకమునకొస్తుంది. కనుక మనకు శరీరము మరియు రక్తమున్నది, మీరంగీకరిస్తే యేసు జీవము మన పాపమునకు ప్రాయశ్చిత్తము జరిగించులాగున ఇచ్చివేయ బడింది, దానికి బదులుగా మనము పాపము చేస్తున్న వారికి క్షమాపణ అందించా గలము కాని దేవుని ఎదుట పాప ప్రాయశ్చిత్త మీవారు చేస్తారు. కనుకనే దానినివ్వగలిగింది ప్రభు భోజనము లేక ప్రభు రాత్రి భోజనము. కనుక ఈ మూడింటిలోనే క్రైస్తవ విశ్వాసము యొక్క ముఖ్యమైన ప్రాధమిక వేదంతము దాగియున్నది. నేర్చుకోవడము, పాడటం మరియు సంస్కార క్రి, అది సమస్తాన్ని దగ్గరకు చేర్చి సనాతనమంటుంది. అయితే ఈ విషయములోని అద్భుత సంగతేమంటే, అన్ని పరిస్థితులలోనూ, మూడింటిలోనూ, ప్రతి వారము ఆరాధనలో జరుగుతుంటాయి.

**డా. దానియేలు బి వల్లాస్:** కశ్చితంగా.

**డా. డారెల్ బోక్:** కనుక ఇది ప్రతి వారము జరుగుతూనే ఉన్నాయి. ఇది తిరిగి మోపబడుతుంది. ఇది ఒక పాటను పూర్తిగా నేర్చుకొనులాగున మరలా మరలా మరలా పడుతుండటం. క్రిస్మస్ కీర్తను

నేర్చుకున్నట్లుగా. నేను కూర్చుని శుద్ధ రాతి పాట వచనాలను నేర్చుకుని నేను శుద్ధరాత్రి లోని నాలుగు వచనాలను ఒక్కరోజులోనే నేర్చుకుంటానని చెప్పలేను. కాని నేను కూర్చుని మరలా మరలా దానిని పాడుతూనే ఉండాలి. చివరికి నేను సంగీతం వినగానే మాటలు గుర్తుకు వస్తాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే. ఈ సంగతులన్నీ ఇప్పటి వరకూ కలిసే ఉన్నాయి మరియు చారిత్రికంగా ఇవి చాలా స్వల్ప సమయము. మరియు నిజమేమంటే, వచ్చే వారం ఈ సంసిప్త విషయాలకు కొన్నిటిని జోడించ నున్నాము. నిజానికి, మనమింకా అపోస్తలుల పత్రికల యొద్దకు రాలేదు. సజీవులుగా ఉన్న అపోస్తలులు పత్రికలను పుస్తకాలను వ్రాయడం ప్రారంభించారు. మనకు నాలుగు సువార్తలు మరియు మిగిలిన నూతన నిబంధన లభించాయి, మరియు అది జరిగినప్పుడు నేను దానిని గట్టిగా పట్టుకోవాలనుకుంటున్నాను. దాని తర్వాత అపోస్తలుల విద్యార్థులు తాము అపోస్తలుల వద్ద విన్న వాటిని వ్రాయడం ప్రారంభించారు. మరియు వారికి విద్యార్థులున్నారు. అయితే నా కిష్ట మైనదేమంటే మొదటి నుండి చివరి వరకు సమాచారపు గొలుసు తెగిపోకుండా కొనసాగుతూనే వచ్చింది. చారిత్రక మూలాలు మరియు వాటికి జతచేరివి తిరిగి యేసు యొద్దకు నడిపిస్తాయంటే, మేము చెప్పినది ప్రజలు అర్థం చేసుకుంటే అది మీడియాలో యేసు సామాన్య మానవుడు అని క్రైస్తవ విశ్వాసానికి వ్యతిరేకంగా వస్తున్న మాటలను పడవేస్తుంది. చివరి మాట ఉందా?

**డా. డారెల్ బోక్:** అవును. ఇక్కడ మేము మీడియాను తప్పు పట్టడము లేదు. మీడియా చేస్తున్నదంతా సమాజములో జరుగుతున్న చర్చనియాంశమును చూపిస్తుంది. అది వారి ఉద్యోగం. కాని వాటిని మనము మీడియా వలన తెలుసుకుంటాము. కనుక చర్చనీయాంశ మేమిటో వాటికి ఎలా జవాబియాలో తెలుసు కోవడము ముఖ్యము. ఇంటికి తీసుకు వెళ్లాల్సిందిదే, అనగా క్రైస్తవ విశ్వాసులు ఈ చర్చనీయాంశమును మాట్లాడటానికి సిద్ధంగా ఉండాలి ఎందుకనగా అదే క్రైస్తవ విశ్వాసమని అందరనుకుంటున్నారు కనుక.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే. డారెల్ మరియు డాన్ ఈ పుస్తకాన్ని వ్రాసారు, యేసును కించపర్చుట, ఇది సనాతన క్రైస్తవ విశ్వాసమునుండి యేసు సామాన్య మానవుడనే ఆలోచనకు నడిపించే విషయాలను తెలియజేస్తుంది. మన కార్యక్రమములో మరిన్ని విషయాలను నేర్చుకోనున్నాము. కాని వచ్చే వారంలో మనము విశ్వసించే ప్రాధమిక విషయాలేమిటిమనకు ఏది ఇవ్వబడినవనే వాటిని గురించి చర్చించనున్నాము. కనుక తప్పక మీరు చూస్తారనుకుంటున్నాము.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  FREE John Ankerberg Show App download చెసుకొండి**

**“Pray to accept Jesus Christ” @ JAshow.orgను**

**Download చెసుకొండి**

**కాపీరైట్ 2015 ATRI.**